teluguislam.net



# ముస్లిమేతర దంపతులలో ఏ ఒక్కరో ఇస్లాం స్వీకరిస్తే...

**202వ అంశం** ముస్లిమేతర దంపతులలో ఏ ఒక్కరో ఇస్లాం స్వీకరిస్తే వారి వివాహ బంధం తెగిపోతుంది. ముస్లిం స్త్రీ ముస్లిమేతర భర్తకొరకు ధర్మసమ్మతం (హలాల్) కాజాలదు. ముస్లిం పురుషుడు ముస్లిమేతర స్త్రీ కొరకు సమ్మతం కాజాలడు.

**203వ అంశం** వివాహిత స్త్రీ ఇస్లాం స్వీకరించి ఇస్లామీయ వ్యవస్థలోకి ప్రస్థానం చేసి రాగానే, ఆమె వివాహ బంధం దానంతట అదే తెగిపోతుంది. తాను గర్భవతి కాదని నిర్ధారణ అయ్యాక 'ఇద్దత్' గడపకుండానే ఆమె పునర్వివాహం చేసుకోగలదు.

**204వ అంశం** దారుల్ కుఫ్ర్ నుంచి ముస్లింగా మారి వచ్చిన మహిళల మహర్ హక్కును వారి భర్తలకు ఇస్లామీయ ప్రభుత్వం వాపసు చేయాలి. ముస్లింలు వివాహమాడిన అవిశ్వాస స్త్రీలు గనక దారుల్ కుఫ్ర్‌లో ఉండిపోతే, వారి మహర్ సొమ్మును సంబంధిత అవిశ్వాసుల నుండి వసూలు చేసుకోవాలి.

﴿ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِذَا جَاءَكُمُ الْمُؤْمِنَاتُ مُهَاجِرَاتٍ فَامْتَحِنُوهُنَّ ۖ اللَّهُ أَعْلَمُ بِإِيمَانِهِنَّ ۖ فَإِنْ عَلِمْتُمُوهُنَّ مُؤْمِنَاتٍ فَلَا تَرْجِعُوهُنَّ إِلَى الْكُفَّارِ ۖ لَا هُنَّ حِلٌّ لَهُمْ وَلَا هُمْ يَحِلُّونَ لَهُنَّ ۖ وَآتُوهُمْ مَا أَنْفَقُوا ۚ وَلَا جُنَاحَ عَلَيْكُمْ أَنْ تَنْكِحُوهُنَّ إِذَا آتَيْتُمُوهُنَّ أُجُورَهُنَّ ۚ وَلَا تُمْسِكُوا بِعِصَمِ الْكَوَافِرِ وَاسْأَلُوا مَا أَنْفَقْتُمْ وَلْيَسْأَلُوا مَا أَنْفَقُوا ۚ ذَٰلِكُمْ حُكْمُ اللَّهِ ۖ يَحْكُمُ بَيْنَكُمْ ۚ وَاللَّهُ عَلِيمٌ حَكِيمٌ ﴾ (١٠:٦٠)

"ఓ విశ్వాసులారా! విశ్వసించిన స్త్రీలు మీ వద్దకు వలస వచ్చినప్పుడు మీరు వారిని పరీక్షించండి. (ఆ విషయానికి వస్తే) వారి విశ్వాసం గురించి అల్లాహ్‌కు బాగా తెలును. వారు గనక విశ్వాస పాత్రులని మీకు అనిపిస్తే వారిని అవిశ్వాసుల వద్దకు తిప్పి పంపకండి. ఈ స్త్రీలు వారికి ధర్మసమ్మతం కారు. వారు కూడా ఈ స్త్రీలకు ధర్మసమ్మతం కాజాలరు. అవిశ్వాసులు ఖర్చుచేసినది వారికి చెల్లించండి. తర్వాత మీరు ఈ స్త్రీలకు మహర్ సొమ్మును చెల్లించి వారిని

వివాహమాడటం ఏ మాత్రం దోషం కాదు. విశ్వసించని స్త్రీల మానాన్ని మీ వివాహ బంధంలో ఉంచకండి. మీరు ఖర్చు పెట్టినది అడిగి తీసేసుకోండి. అటు అవిశ్వాసులు కూడా వారు ఖర్చుచేసినది అడిగి తీసేసుకోవాలి. ఇది అల్లాహ్ ఆజ్ఞ (తీర్పు). దీన్ని ఆయన మీ మధ్య విధించాడు. అల్లాహ్ మహా జ్ఞాని, మహా వివేకి. (అల్ ముమ్తహిన : 10)

వివరణ: 1) దారుల్ కుఫ్ర్ నుంచి వలస వచ్చిన వివాహిత ముస్లిం మహిళల మహర్ హక్కును దారుల్ కుఫ్రకు చెల్లించినది గాక, ముస్లింలతో పునర్వివాహ సందర్భంగా మళ్ళీ వేరుగా మహర్ ఇవ్వవలసి ఉంటుంది.

2) ఇస్లాం స్వీకరించిన పురుషుని భార్య గనక గ్రంథ వహుల మహిళ అయివుంటే (యూదురాలు, క్రైస్తవురాలు), ఆమె తన మతం మీదే ఉన్నప్పటికీ వివాహ బంధం తెగదు.

## 205వ అంశం ముష్రిక్ లేదా కాఫిర్ దంపతులు ఏక కాలంలో ఇస్లాం స్వీకరిస్తే లేదా కొంచెం అటూఇటుగా ధర్మపరివర్తన చెందిన ముస్లిం అవుతే వారి వివాహబంధం యధాతథంగా ఉంటుంది.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) కథనం: "దైవప్రవక్త (స) తన కుమార్తె హజ్రత్ జైనబ్ (ర.అన్హా)ను ఆమె భర్త అయిన హజ్రత్ అబుల్ ఆస్ (రజి) దగ్గరికి రెండేళ్ల తరువాత (అంటే ఆయన ఇస్లాం స్వీకరించిన మీదట) పూర్వపు వివాహబంధం ప్రాతిపదికపైనే పంపించారు." (ఇబ్నుమాజా-2009 సహీహ్).[1]

1. సహీహ్ సుననె ఇబ్నుమాజా, లిల్ అల్బానీ - మొదటిభాగం, హ.నెం.1635